క్లుప్తంగా

కాలేజీకి వితరణ



యాంప్లిఫైర్ అందజేస్తున్న ప్రజా ప్రతినిధులు

సంతబొమ్మాళి: మండలం నౌపడ పంచాయతీ సీతానగరం గ్రామానికి చెందిన వైస్ సర్పంచ్ వాడరేవు రవికుమార్, సోదరులు వెంకటేష్ కలిసి తండ్రి రామయ్య జ్ఞాపకార్థం నౌపడ ప్రభుత్వ జూనియర్ కాలేజీకు రూ.20వేలు విలువైన విద్యుత్ యాంప్లిఫైర్‌ను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పిలక బందాదేవి, పీఏసీఎస్ డైరెక్టర్ రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీ బత్సల సుధాకర్, ప్రిన్సిపాల్ నారాయణరావు పాల్గొన్నారు.

29న యంగ్ ఇండియా సదస్సు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏఐవైఎఫ్ ప్రతినిధులు

టెక్కలి: ఏఐవైఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 29న విజయవాడలో జరగనున్న యంగ్ ఇండియా సదస్సును జయప్రదం చేయాలని రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.యుగంధర్ కోరారు. ఈ మేరకు శనివారం టెక్కలిలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కిషోర్, సూర్య, మహేష్, పృథ్వీ, గణేష్, కరుణాకర్ పాల్గొన్నారు.

ఎంఈఓకు సత్కారం



ఎంఈఓ అప్పారావును సత్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు

ఇచ్ఛాపురం రూరల్: మండల విద్యాధికారిగా కురమాన అప్పారావు వరుసగా రెండేళ్లు జిల్లా ఉత్తమ ఎంఈఓగా అవార్డు తీసుకోవడం ఆయన పనితీరుకు నిదర్శనమని మండల ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు కొనియాడారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు తీసుకున్న అప్పారావును శనివారం ఇచ్ఛాపురం విద్యావనరుల కేంద్రంలో వైఎస్సార్‌టీఎఫ్, ఏపీటీఎఫ్, యూటీఎఫ్, ఆపస్, పీఆర్‌టీయూ సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

కంటివెలుగు కళ్లద్దాల పంపిణీ



కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న పోతనపల్లి హరిప్రసాద్

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు పల్లివీధిలో వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. వార్డు కౌన్సిలర్ పోతనపల్లి ఉమామహేశ్వరి చేతులమీదుగా వీటిని అందజేశారు. కార్యక్రమంలో పట్టణ యువజన విభాగ అధ్యక్షుడు పోతనపల్లి హరిప్రసాద్, నాయకులు యామారపు తాతారావు, బన్నాడ ఆనందరావు, పృథ్వీరాజ్, సోమేశ్వరరావు, సాయి, ఆశావర్కర్ సబితా పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల విజేత గొల్లమాకన్నపల్లి



కబడ్డీ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

పలాస: మండలంలోని రంగోయి గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో గొల్లమాకన్నపల్లి జట్టు విజేతగా నిలిచింది. 20 జట్లు పాల్గొన్న ఈ టోర్నీలో ఫైనల్లో మామిడిపల్లి జట్టుపై విజయం సాధించి ట్రోఫీ అందుకుంది. అభ్యుదయ యువజన సంఘం వార్షికోత్సవం సందర్భంగా ఈ పోటీలు నిర్వహించారు. విజేతలకు సర్పంచ్ గేదెల లక్ష్మీకుమారి సూర్య చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు గేదెల హేమారావు, ఉప సర్పంచ్ బి.లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

బీమా సాయం అందజేత



తక్షణ సాయం అందిస్తున్న నేతలు

ఇచ్ఛాపురం: పురపాలక సంఘం పరిధిలో 6వ వార్డు గిలాయివీధిలో గిలాయి హరి మృతిచెందడంతో అతని తల్లి బైరమ్మకు వైఎస్సార్ బీమా తక్షణ సాయం రూ.10 వేలు శనివారం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ యూత్ అధ్యక్షుడు పరపటి కోటిరెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పీహెచ్‌సీకి కొత్తకళ



సుందరంగా తయారైన కొళిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



- మారిన కొళిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రూపురేఖలు
- నాడు – నేడుతో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు
- ఇద్దరు వైద్యులతో రోగులకు సేవలు



టీడీపీ హయాంలో ఆస్పత్రి కిటికీల దుస్థితి

ఇచ్ఛాపురం రూరల్ : గత ప్రభుత్వాల హయాంలో వైద్యసేవల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్తే పగిలిన కిటికీలు, ఊడిన ఊచలు, వేలాడే తలుపులు, వెలిసిన రంగులు దర్శనమిచ్చేవి. డాక్టర్లు సకాలంలో వచ్చేవారు కాదు. వైద్యుల స్థానంలో దిగువ స్థాయి సిబ్బంది తమకు తోచిన వైద్యం చేసిన ఘటనలు కోకొల్లాలు. మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాల పరిస్థితి మరింత దారుణంగా ఉండేది. అత్యవసర సమయంలో రోగులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు పరిస్థితి మారింది. ప్రజారోగ్యానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పీహెచ్‌సీలకు కొత్తరూపు కల్పించారు. శిథిలావస్థలో ఉన్న కొళిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 'నాడు–నేడు' పథకం ద్వారా రూ.38 లక్షలతో అభివృద్ధి చేశారు. ఆస్పత్రి రూపురేఖలు సమూలంగా మార్చేశారు. గతంలో అస్సలు వైద్యులే లేని పరిస్థితి ఉండగా, నేడు ఇద్దరు డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది రోగులకు పూర్తిస్థాయిలో సేవలందిస్తున్నారు.

కార్పొరేట్‌కు దీటుగా..

గత ప్రభుత్వ హయాంలో కొళిగాం ఆస్పత్రిలో రోగులకు అంతంత మాత్రంగే వైద్య సేవలు అందేవి. వైద్యులు, సిబ్బంది పూర్తిస్థాయిలో ఉండేవారు కాదు. ఒకవేళ వైద్యులు వచ్చినా వారం రోజుల్లో రెండు సార్లు మాత్రమే వచ్చేవారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడంతో ఇద్దరు వైద్యులతో పాటు సిబ్బంది కూడా వచ్చారు. నాడు–నేడుతో కార్పొరేట్ స్థాయిలో ఆస్పత్రిని అభివృద్ధి చేశారు.

– లోపింటి దీనబంధురెడ్డి, కీర్తిపురం, ఇచ్ఛాపురం మండలం

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక

సంతబొమ్మాళి: మండలంలోని తాళ్లవలస గ్రామానికి చెందిన 200 మంది టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. జెడ్పీటీసీ సభ్యులు పాల వసంతరెడ్డి ఆధ్వర్యంలో శనివారం వీరందరికీ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టెక్కలి ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, ఎంపీగా పేరాడ తిలక్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరగడంతో పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గున్న జానకమ్మ, మాజీ సర్పంచ్ కురమాన కృష్ణారావు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న జెడ్పీటీసీ వసంతరెడ్డి

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

కవిటి: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. శనివారం లండారిపుట్టుగ పంచాయతీ శావసానపుట్టుగలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. జిల్లా పరిషత్ నిధులు రూ.5లక్షలతో ఈ పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, మాజీ ఎంపీపీ నర్తు చామంతి, వైఎస్సార్ సీపీ నేత నర్తు శివాజీ తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్సీ నర్తు రామారావు

ప్రజారోగ్యానికి రక్ష 'సురక్ష'



కవిటి:వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ శశిధర్



టెక్కలి పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

కవిటి: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదల ఆరోగ్యానికి రక్షా కవచమని కవిటి ఎంపీటీసీ సభ్యుడు పూడి నీలాచలం అన్నారు. శనివారం కవిటి–2 సచివాలయం పరిధిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రాజపురం పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ కె.శశిధర్ ఆధ్వర్యంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈఓ జి.వీరభద్రస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

టెక్కలి: టెక్కలి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున స్పందన లభించింది. వివిధ రకాల వ్యాధుల నిర్ధారణకు హాజరైన వైద్య నిపుణులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులు అందజేశారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ



సంతబొమ్మాళి: ఆరోగ్యశ్రీ కార్డులను అందజేస్తున్న సర్పంచ్



సోంపేట: పలాసపురంలో హెల్త్‌కార్డులు పంపిణీ చేస్తున్న సర్పంచ్

సంతబొమ్మాళి: వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వైద్యసేవల పరిధి మొత్తాన్ని రూ.25 లక్షలకు పెంచడం పేదలకు మేలు చేకూర్చుతుందని నౌపడ సర్పంచ్ బందాదేవి అన్నారు. శనివారం వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులను పలువురికి అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సోంపేట: రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న డాక్టర్ వైఎస్సార్ హెల్త్ కార్డుల ద్వారా ప్రతి వ్యక్తి రూ.25 లక్షల వరకు వైద్య సేవలు ఉచితంగా పొందవచ్చునని పలాసపురం సర్పంచ్ తడక జోగారావు అన్నారు. పలాసపురంలో శనివారం డాక్టర్ వైఎస్సార్ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిరియా అప్పలస్వామి, ఏఎన్‌ఎం వద్యావతి, వలంటీర్స్, ఆశ వర్కర్స్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్వేచ్ఛా నృత్య తరంగిణి కళాకారుల ప్రతిభ

ఇచ్ఛాపురం: పట్టణానికి చెందిన స్వేచ్ఛా నృత్య తరంగిణి నాట్యాలయం స్టార్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో పేరు నమోదుచేసుకుందని నాట్యాలయం అధ్యక్షుడు కె.గోవిందరావు తెలిపారు. హైదరాబాద్‌లో సాంస్కృతిక కళాధార, బాలాత్రిపురసుందరి నృత్య కళానిలయాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కళాతరంగిణి నాట్యావాయిద్య సంగీత కళాప్రదర్శనలో నాట్యకారులు కుమార్, వర్షిత, తేజశ్రీ, జ్ఞానేశ్వరి, ఉపాషన, లావణ్య, అనుశ్రీ, లాస్య, శ్రీవల్లిక, రోషిణి, సాయిదీపస్విత, కావ్యశ్రీలు నాట్యఅవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా నాట్యాలయం పేరును స్టార్‌బుక్ ఆఫ్ రికార్డులో నమోదు చేశారు.



అవార్డులు అందుకుంటున్న నాట్యాలయం నిర్వాహకులు

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న సర్పంచ్ రామచంద్ర ప్రధాన్

కంచిలి: మండలంలోని ముండ్ల పంచాయతీ కేంద్రంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో మంజూరైన సిమెంటు రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ రామచంద్ర ప్రధాన్ శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల వితరణ



పుస్తకాలు అందిస్తున్న ట్రస్ట్ చైర్మన్ రాధాకాంత్, హెచ్‌ఎం అప్పలస్వామి

వజ్రపుకొత్తూరు రూరల్: నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు 'కన్నయ్య మాస్టర్ ఎడ్యుకేషన్ చారిటీ' సౌజన్యంతో యూటీఎఫ్ ప్రచురించిన మోడల్ టెస్ట్ పేపర్ బుక్స్‌ను వితరణగా అందించారు. ఈ మేరకు శనివారం హెచ్‌ఎం టి.అప్పలస్వామి, ట్రస్ట్ చైర్మన్ ననపల రాధాకాంత్ చేతుల మీదుగా పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు కె.సూర్యనారాయణ, టి.యర్రయ్య, కె.జయరాం, ధనుంజయరావు, శ్రీనివాసరావు, లోకేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పలాసలో ఆసరా సభ నేడు

పలాస: పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఆదివారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్ ఆసరా లబ్ధిదారులతో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి పలాస మండల లబ్ధిదారులంతా హాజరుకావాలని కోరారు.

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 31 వార్డులకు సంబంధించి వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆదివారం సాయంత్రం కాశీబుగ్గ సంతమైదానంలో వైఎస్సార్ విగ్రహం వద్ద జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు, కమిషనర్ టి.నాగేంద్రకుమార్ తెలిపారు. మంత్రి సీదిరి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సంతబొమ్మాళి: నౌపడ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ ఎం.శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ మరమ్మతుల నేపథ్యంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

నేడు తెలగ కుల ఆత్మగౌరవ పాదయాత్ర

ఇచ్ఛాపురం: తెలగ కుల ఆత్మగౌరవ పాదయాత్ర ఆదివారం ఇచ్ఛాపురం నుంచి ప్రారంభించనున్నట్లు తెలగకుల ఉత్తరాంధ్ర నాయకులు పల్లంటి వెంకటరామారావు తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలగ కులస్తులకు బీసీ రిజర్వేషన్ల సాధనకు చేపట్టనున్న ఈ పాదయాత్రలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలగ కులపెద్దలు పాల్గొన్నారు.

29న మున్సిపల్ సమావేశం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ సాధారణ కౌన్సిల్ సమావేశం ఈ నెల 29న ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు విధిగా హాజరుకావాలని కోరారు.

పరిమళించిన మానవత్వం

ఇచ్ఛాపురం: పట్టణంలోని రామలింగేశ్వరాలయం ఆవరణలో భిక్షాటన చేస్తూ జీవించిన సిబోకుమార్ బాబా అనే సాధువు శనివారం మృతిచెందడంతో స్థానిక యువత, హెచ్‌సీ రామారావు కలిసి సంప్రదాయబద్ధంగా దహన సంస్కారాలు పూర్తి చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బి.జగన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్రకుమార్, రాజు, రంగా తదితరులు పాల్గొన్నారు.



అంత్యక్రియలు చేస్తున్న హెచ్‌సీ రామారావు, యువకులు

ఉప్పొంగిన ఉత్సాహం

విశాఖ జిల్లా భీమిలి మండలం సంగివలస వద్ద శనివారం జరిగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభకు టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల నుంచి అశేషంగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. రానున్న ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపేందుకు 'సిద్ధం' నినాదంతో బస్సుల్లో బయలుదేరారు. జయహో జగన్ నినాదాలతో జాతీయ రహదారి పొడవునా వైఎస్సార్‌సీపీ కార్యకర్తల కోలాహలంతో సందడిగా మారింది.

– సాక్షి నెట్‌వర్క్



టెక్కలి: సభకు తరలివెళ్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



కాశీబుగ్గ: భీమిలి సభకు వెళ్లే బస్సుల వద్ద 5వ వార్డు పార్టీ శ్రేణులు



ఇచ్ఛాపురం రూరల్: బస్సులను ప్రారంభిస్తున్న ఎంపీపీ పుష్ప, జెడ్పీటీసీ నారాయణమ్మ



కంచిలి: సభకు బయలుదేరిన మండల వైఎస్సార్ సీపీ నేతలు



ఇచ్ఛాపురం రూరల్: బస్సులో వెళ్తున్న మండల పార్టీ కన్వీనర్ పి.రాజశేఖరరెడ్డి, పార్టీ కార్యకర్తలు



ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం పురపాలక సంఘం వైఎస్సార్ సీపీ నేతలు



వజ్రపుకొత్తూరు రూరల్: ఉత్సాహంతో బయలుదేరిన పార్టీ శ్రేణులు



వజ్రపుకొత్తూరు రూరల్: భీమిలి సభకు వెళ్తున్న పార్టీ నాయకులు



కాశీబుగ్గ:ఉత్సాహంతో బయలుదేరిన 9వ వార్డు వైఎస్సార్ సీపీ శ్రేణులు

ఆదివాసీ యోధుల చరిత్ర వెలికితీయాలి

పలాస: విస్మృతికి గురైన కళింగసీమ ఆదివాసీ యోధుల చరిత్రను వెలికితీయాలని రచయిత, పరిశోధకుడు బద్రి కూర్మారావు చెప్పారు. విజయనగరం కేంద్రీయ గిరిజన విద్యాలయంలో రెండు రోజుల పాటు జరిగిన రైటింగ్ ఆఫ్ ట్రైబల్ హిస్టరీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సెమినార్‌లో పలాస మండలం రంగోయి గ్రామానికి చెందిన బద్రి కూర్మారావు పాల్గొని పత్ర సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళింగసీమలో బ్రిటీషర్లను ఎదిరించి అసువులు బాసిన కొర్ర మల్లయ్య, తాత్రాజుల చరిత్ర ఇంతవరకు వెలుగులోకి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విజయనగరం కేంద్రీయ విద్యాలయానికి కొర్ర మల్లయ్య పేరు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. అండమాన్ జైలులో శిక్ష అనుభవించిన పండు పడాలు చరిత్ర కూడా వెలికితీయాలని కోరారు. అనంతరం వైస్‌చాన్సలర్ ప్రొఫెషర్ కట్టమణి పత్ర సమర్పకులకు సర్టిఫికెట్లు అందజేశారు.



సర్టిఫికెట్ అందుకుంటున్న బద్రి కూర్మారావు

సంక్షిప్తంగా..

టెక్కలి సీఐగా పైడయ్య



టెక్కలి రూరల్: టెక్కలి అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పల్ల పైడయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన పోలీస్ బదిలీల్లో భాగంగా ఈయన ఆమదాలవలస నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. టెక్కలి సర్కిల్ కార్యాలయానికి స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా వ్యవహరించనున్నారు.

వేంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు

కంచిలి: మండల కేంద్రం కంచిలిలో కంచమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో గల వేంకటేశ్వర ఆలయంలో స్వామివారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పురుష షోక్త హోమం చేపట్టగా పలువురు దంపతులు పాల్గొని పూజలు చేశారు.

21వ వార్డులో పారిశుద్ధ్య పనులు

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో శనివారం ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ పప్పల ప్రసాదరావు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు న్యూకాలనీ, మహారాణిపేట, శారదానగర్, మహేశ్వరమ్మ ఆలయం, చాకలచెరువు, హరిసాగరం పరిసర ప్రాంతాల్లో కాలువలు, పరిసరాలను శుభ్రం చేశారు.